

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 31 జనవరి 2026 పేజీలు 8

# తెరపైకి మళ్ళీ గండూరి దంపతులు

**పేట చైర్మన్ రేసులో గండూరి ప్రవళ్లిక ప్రకాశ్**

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేటకు గుర్తింపు**

**వేర్వేరు వార్డుల్లో దంపతుల పోటీ**

**అన్ని మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు మాజీ మంత్రి వ్యూహాలు**



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లా ను మరోమారు తన ఖేజిక్కించుకునే విదంగా అధికార పార్టీకి దీటుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తన రాజకీయ అనుభవాన్ని రంగరిస్తు..2029 లో మళ్ళీ కేసీఆర్ ను సి ఎం ను చేసేందుకు తన రాజకీయ చతురతను చాటుతున్నట్లు అర్ధం అవుతుంది. ఈ నేపథ్యంలోనే పేట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలన్న తలంపుతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఉన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట తో పాటు నలగొండ మేయర్, కోదాడ , హుజూర్నగర్, దేవరకొండ, మిర్యాలగూడ, భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ లను కూడా వదిలేది లేదని శ్రేణులకు ఇటీవల దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే తనదైన శైలి లో అధికార పార్టీకి దెబ్బ కొట్టెందుకు పలు వ్యూహాలు రచించారు. ఇదే తరహాలో ఈమారు సూర్యాపేట చైర్మన్ పీఠాన్ని కూడా దక్కించుకోవాలంటే పీఠానికి తగిన వారిని దింపాలన్న ఆలోచనతోనే ముందుచూపుతో గండూరి ప్రవల్లిక ప్రకాశ్ దంపతులను బరిలోకి దింపాలని ఆలోచన చేసినట్లు తెలుస్తుంది. ఈ మారు మళ్లీ తెరపైకి మాజీ మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవళిక ప్రకాష్ దంపతులను బరిలోకి దింపనున్నట్లు సమాచారం. ఇప్పటికే గండూరి దంపతులు వేరువేరు ల నుంచి నామినేషన్ దాఖలు చేయడంతో మళ్ళీ గండూరి దంపతులు మున్సిపల్ చైర్మన్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

**చైర్మన్ రేసులో గండూరి దంపతులు..**

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూచన మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రవళిక ప్రకాష్ దంపతులు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ రేసులో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వారికి హామీ ఇవ్వడంతో రెండు వార్డుల నుంచి వేరువేరుగా నామినేషన్లు వేశారు. 2014 నుంచి 2019 వరకు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రవళికప్రకాష్ కు అనుభవం ఉంది.అంతేకాదు ఆమె హయాంలో జగదీష్ రెడ్డి ఆశీస్సులతో పేటను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపింది. సూర్యాపేట మున్సిపాలిటీలో కాగిత రహిత పాలన సైతం తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుంది. అలాగే వివిధ సమస్య లతో కార్యాలయానికి ఇంటికీ పట్టణ ప్రజలు ఎవరొచ్చిన చిరునవ్వు తో

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

**జిల్లా వ్యాప్తంగా 1604 నామినేషన్లు**

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల నుంచి పోటా పోటీగా నామినేషన్లు**

**ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ ..**

**నేడు ఆశావాహుల ఉత్కంఠకు తెర**



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆశావాహులు శుక్రవారం నామినేషన్ల ఘట్టం చివరి కావడంతో భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ ,సూర్యాపేట , కోదాడ , తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 141 వార్డులకు గాను 1604 వార్డ్ నామినేషన్లు దాఖలు అయ్యాయి. అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన పార్టీల నుంచి భారీ ఎత్తున ఆశావాహులు నామినేషన్లు వేశారు.

**పోటా పోటీగా నామినేషన్లు..**

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అధికార కాంగ్రెస్ బిజెపి నుంచి పెద్ద ఎత్తున కౌన్సిలర్లుగా బరిలో నిలిచేందుకు ఆశావాహులు నామినేషన్లు దాఖలు చేశారు.అయితే సూర్యాపేట ,హుజూర్నగర్, కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా ఖరారైంది. బిఆర్ఎస్‌చెందిన అభ్యర్థుల జాబితా ఏ ఒక్క మున్సిపాలిటీలో కూడా ఖరారు కాలేదు . బిజెపి నుంచి వేసిన ఆశావా హులు వారి స్థానాలు పదిలమని భావిస్తున్నారు . ఏది ఏమైనా శని ఆదివారాల్లో ఆశావాహుల ఉత్కంఠకు తెర పడనుంది. (మిగతా వార్త 2వ పేజీలో)

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శుక్రవారం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఎంసి ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తో కలసి కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ అరుంధతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల విధులు ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి





### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతులలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హనుమంతరావు పాల్గొని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఎన్నికల విధులకు డ్యూటీలు వేసిన ప్రతి ఒక్కరు విధుల్లో చేరాలని ఎవ్వరికీ కూడా మినహాయింపు ఉండదన్నారు. పోలింగ్ సామగ్రిని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి బాలెట్ పేపర్స్, పోలింగ్ బాక్సులు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం నిక్ష్పాక్షకంగా ఉండాలని తెలిపారు.

ఈశిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి సత్యనారాయణ, మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి,ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ







**అనుచరులతో భారీ ర్యాలీగా తరలివచ్చిన అభ్యర్థులు.**

కోదాడ,మేజర్ న్యూస్ః మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం అభ్యర్థులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వివిధ పార్టీల అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీలుగా తరలివచ్చి నామినేషన్లు సమర్పించారు. గడువు ముగిసే సమయానికి నామపత్రాలు సమర్పించేందుకు అభ్యర్థులు పోటీ పడటంతో కార్యా లయ ఆవరణలో కోలాహలం నెలకొన్నది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేయగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీబందోబస్తు నిర్వహించారు. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చైర్మన్ రేస్ లో ఉన్న ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులు, పారా సీతయ్య దంపతులు, దేవరపల్లి మల్లీశ్వరి రెడ్డి, గుండపనేని నాగేశ్వరరావు దంపతులు ఒక్కొక్కరు ఒకటి నుంచి రెండు, మూడు వార్డులలో నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ వేయడానికి ముందు అభ్యర్థులు దేవాలయాల్లో పూజలునిర్వహించి అనుచరులతో ర్యాలీగా నామినేషన్‌కేంద్రానికి చేరుకున్నారు.

## తెరపైకి మళ్ళీ గండూరి దంపతులు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆహ్వానించడం ఆమె కె సొంతం. పాలన లో ఆమెను అమ్మ అనేలా పేరు సొంతం చేసుకుంది.

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేట కు గుర్తింపు,,**

సూర్యాపేట మున్సిపాలిటీకి గండూరి ప్రవళిక ప్రకాష్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేట కీర్తిని చాటారు. అంతేకాదు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా పేట మున్సిపాలిటీకి అవార్డు లభించింది. అలాగే ఎక్స్ లెన్స్ అవార్డును సైతం కైవసం చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆమె చేసిన ఐదేళ్లలో ఎన్నో అవార్డులు రివార్డులు సొంతం చేసుకొని రాష్ట్రస్థాయిలో ఇటు సూర్యాపేటకు అటు టిఆర్ఎస్ పార్టీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి పెట్టారు. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ సైతం ప్రవల్లిక తన పెద్దబిడ్డగా సంబోధించి నిండు సభలో పేరు చదివి వినిపించారు. ఏదేమైనా మరో మారు పేట మున్సిపల్ చైర్మన్ రేసులో గండూరి ప్రవలిక ప్రకాష్ దంపతులు ముందుకు రావడంతో సూర్యాపేట పట్టణంలో చర్చనీయంశమైంది.

## హాలియా మున్సిపాలిటీలో 135 నామినేషన్లు



**హాలియా ,మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో రెండవ సాధారణ ఎలక్షన్స్ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ 2026లకు సంబంధించి నామినేషన్ హాలియా మున్సిపల్ అభ్యర్థుల వివరాలు, కాంగ్రెస్61, బిఆర్ఎస్ 40, బిజెపి 11, బీఎస్పీ4, ఇతరులు 19, మొత్తం నామినేషన్ లు వేసినవి 135.

## ముగిసిన నామినేషన్ల పర్వం.
## 12 వార్డులకు 107 నామినేషన్లు




మోత్కూర్,మేజర్ న్యూస్: మోత్కూరు మున్సిపల్ పరిధిలో ఉన్న 12 వార్డులకు చివరి రోజు శుక్రవారం 70 నామినేషన్లు దాఖలైనట్లు, మొత్తం 137 స్వీకరించినట్లు మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు 3, రెండో రోజు 34, 3 వ రోజు 70 నామినేషన్లు వచ్చాయని పేర్కొన్నారు.

## మొత్తం 117 నామినేషన్లు దాఖలు

**చండూరు, మేజర్ న్యూస్ః**మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్స్ స్వికరణలో భాగంగా మూడు రోజుల నుండి 10వార్డులకు గాను 117 నామినేషన్ దాఖలు అయినట్లు చండూరు మున్సిపల్ కమిషనర్ ఎలిశెట్టి మల్లేశం తెలిపారు. దీంతో శుక్రవారం నామినేషన్ల పర్వం ముగి సింది. కాంగ్రెస్ పార్టీ నుండి 45, టిఆర్ఎస్ పార్టీ నుండి 26, బిజెపి పార్టీ నుండి 20, బీఎస్పీ పార్టీ నుండి 03, ఇతర పార్టీల వారు 07, స్వతంత్ర అభ్యర్థులు 16 నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియను చండూర్ ఆర్డీవో శ్రీదేవి ఎప్పటికప్పుడు పరిశీలించారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. కౌన్సిలర్ అభ్యర్థులు రిటర్నింగ్ అధికారుల వద్ద తమ నామినేషన్లు దాఖలు చేయగా, సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాల్లో ఉన్న అభ్యర్థుల పత్రాలను అధికారులు స్వీకరించారు. ఈ దశ ముగియడంతో ఎన్నికల ప్రక్రియ కీలక మలుపు తిరిగింది. 48 వార్డుల నుండి పలు పార్టీలకు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, నామినేషన్ దాఖలు చేశారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్




**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః**తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీ రామ్ రెడ్డి మాట్లాడుతూ క్యాంపులో భాగంగా ప్రతి వార్డులో పరిశుభ్రత, అవేర్నెస్, మెడికల్ క్యాంపు, ప్లాంటేషన్, కాంపిటీషన్, ఇంటింటి సర్వే అని నిర్వహించనున్నట్టు తెలిపారు. క్యాంపులో భాగంగా వీరారెడ్డి పల్లి గ్రామాన్ని ఎంచుకున్నట్లు గ్రామంలో ఏడు రోజుల పాటు గ్రామంలో ఉంటూ గ్రామీణ ప్రజలతో మమేకమై ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక టీం తో అవగాహన సదస్సు, క్లీన్ అండ్ క్లీన్ ప్రోగ్రాంలో భాగంగా పరిశుభ్రతపై గ్రామ ప్రజలతో సదస్సును నిర్వహిస్తానని, గ్రామంలో ప్రజల జీవనశైలి పై సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై మెడికల్ క్యాంపు, విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు ,వార్డు సభ్యులు మన్నే మహేష్ నల్ల మహేష్ కనకరాజు నాగరాజు అనురాధ మాజీ సర్పంచ్ గోవిందు చారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ హెచ్ఎం సత్యం, ఏవో తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి రాంకుమార్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండల ఎస్ఐ వెంకన్న గౌడ్ ని మండలలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్షం మహారాజ్ ,బిసి,ఎస్?సి,ఎస్టీ జెఏసీ మండల నాయకుడు సభ్యుడు బొల్లం నరసింహ యాదవ్ ప్రధాన కార్యదర్శి అంజి శంకర్ ఉపాధ్యక్షుడు కొండలు ప్రధాన కార్యదర్శి రామంజి ఉపాధ్యక్షుడు సైదులు కార్యదర్శి మండల నాయకులు విజయ్ కార్తీక్ ఓంకారం నందు సైదులు సురేష్ సైదులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

**(మొదటి పేజీ తరువాయి)**



**ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ..**

ఈనెల 28న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ప్రశాంతంగా ముగిసింది . జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ఎక్కడా కూడా ఎలాంటి చిన్న ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు .నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్ వేసే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేశారు . అంతేకాకుండా కేంద్రాల్లో పరిశీలించి సమస్యలను పరిష్కరిం చారు . కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు విగాథం కలగకుండా పోలీసులు బందోబస్తు చేశారు.

## పురపోరులో మొత్తం 333 నామినేషన్లు దాఖలు.
## చివరి రోజు 283 నామినేషన్లు

**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా మొత్తం 35 వార్డులకు గాను క 333 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో 50 నామినేషన్లు దాఖలు కాగా కాగా చివరి రోజు శుక్రవారం నాడు భారీగా 283 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం దాఖలైన నామినేషన్లలో కాంగ్రెస్ నుండి 152, బిజెపి నుండి 28, బి ఆర్ ఎస్ నుండి 73, సిపిఎం సీపీఐ నుండి 4, తెలుగుదేశం నుండి4, జనసేన నుండి 7, బిఎస్పి నుండి 1, ఇండిపెండెంట్ లు 63 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

## తిరుమలగిరి మున్సిపల్ పోరుకు భారీగా నామినేషన్‌లు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీలో నామినేషన్ లు చివరి రోజు కావడం తో మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు అధిక సంఖ్య లో నామినేషన్ల వేశారు. నామినేషన్ సాయంత్రం ముగిసేటప్పటికీ 102 నావి ంనేషన్లు దాఖలుకాగా, మొదటిరోజు 9, రెండవ రోజు 48 మూడవరోజు 102 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం 15 వార్డులకు ఇప్పటివరకు మొత్తం 160 నామినేషన్లు నమోదయ్యాయి. అధికారపక్షం కాంగ్రెస్,ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపి ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలోకి దిగారు. అన్ని పార్టీల నుండి అభ్యర్థులే డమ్మీ నామినేషన్లు అధికంగా వేశారు. తిరుమల గిరి మున్సిపల్ ఎన్నికలకు అధిక సంఖ్యలో నామినేషన్ లు దాఖలు కావడం మున్సిపాలిటీ ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

# మాడ్గులపల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలు

**మాడ్గులపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సేవంత్ డే రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలను క్రీడల కమిటీ చైర్మన్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్, తహశీల్దార్ సరోజపావని తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి మండల, జిల్లా,జాతీయ, అంతర్జాతీయ, స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలతో క్రీడాకారులు నడుమ స్నేహభావంతో పాటు దేహదారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కోకో, కబడ్డీ ,వాలీబాల్, అథ్లెట్ క్రీడలలో పాల్గొనేందుకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ బహుమతిమాడ్గులపల్లి, ద్వితీయ బహుమతి ఆగా మోత్కూర్ గెలుపొందగా ఖోఖో ప్రథమ బహుమతి ఆగామోత్కుర్, ద్వితీయ బహుమతి పాములపాడు, వాలీబాల్ ప్రథమ బహుమతి సేవంత్ డే స్కూల్, ద్వితీయ బహుమతి ఆగామోత్కూర్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి పాములపాడు, ద్వితీయ బహుమతి సేవంత్ డే స్కూల్, ఖోఖో ప్రథమ బహుమతి కన్నేకల్, ద్వితీయ బహుమతి మాడ్గులపల్లి, వాలీబాల్ ప్రథమ బహుమతి కన్నేకల్, ద్వితీయ బహుమతి ఆగామోత్కూర్, జట్లు గెలుపొందారు.



మండల స్థాయిలో గెలిచిన జట్లను నియోజకవర్గస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలలో ఆడిపించనున్నట్లు ఎంపీడీఓ వంశీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, ఆర్ఐ శ్యామ్ సుందర్, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాసీం,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ, జూనియర్ అసిస్టెంట్లు జానయ్య, చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్లు శామీనా, రవితేజ, నాగార్జున,జిపిఓ పెదమాం శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, సురేష్, తదితరు

## ఆగామోత్కూర్ క్రీడాకారులకు టీషర్ట్ల బహుకరణ



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొనే మాడ్గులపల్లి మండలం ఆగా మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ టీ షర్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా భావించి క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడ లలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆగామోత్కూర్ ఫిజికల్ డైరెక్టర్ గురువయ్య మాట్లాడుతూ గ్రామీణక్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీషర్ట్ అనుబంకరించి ముందుకు వచ్చిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి నరేష్ ను అభినందించారు.

# నందికొండ లో ముగిసిన నామినేషన్ల పర్వం

## ఒకే పార్టీలో పలువురి నామినేషన్లు

## 12 వార్డులకు 95 నామినేషన్లు

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:**ప్రపంచ పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో అత్యధికంగా 95 నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తరపున 30 నామినేషన్లు, బి ఆర్ ఎస్ తరపున 37 మంది, బిజెపి తరఫున 12 నామినేషన్లు వేయగా ఇతరులు 16 మంది శుక్రవారం సాయంత్రం గడువు సమయానికి మొత్తం 95 మంది నామినేషన్ లో పాల్గొన్నారు అని అధికారులు పేర్కొన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు గాను వార్డుల వారిగా నామినేషన్లు సమర్పించిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒకటో వార్డులో ఆరుగురు, రెండవ వార్డ్ లో పదిమంది, మూడవ వార్డులో పదిమంది, నాలుగో వార్డ్ లో 9 మంది, ఐదవ వార్డ్ లో 14 మంది, ఆరో వార్డులో 9 మంది, ఏడవ వార్డులో ఏడుగురు, 8వ వార్డులో ఏడుగురు, 9వ వార్డులో ఆరుగురు, పదవ వార్డులో 8 మంది, 11వ వార్డులో కేవలం నలుగురు, 12వ వార్డులో ఐదుగురు నామినేషన్ పత్రాలను సమర్పించిన



వారిలో ఉన్నారు. కాగా చివరి రోజు నామినేషన్ల ప్రక్రియలో పాల్గొనే అభ్యర్థులు పెద్ద ఎత్తు నా బ్యాండ్ మేళాలు, కార్ల ర్యాలీలు, బైకు ర్యాలీలు, పాదయాత్ర ద్వారా వచ్చి నామినేషన్లు సమర్పించే కార్యక్రమం లో చురుకుగా పాల్గొన్నారు. కాగా ప్రధాన పార్టలైన కాంగ్రెస్, బి పార్టీల మధ్య హోరాహోరి గానామినేషన్లను చివరి రోజున సమర్పించారు.

## స్వతంత్ర అభ్యర్థి దొంతి రెడ్డి పద్మ మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** గత మున్సిపాలిటీ ఎన్నికల్లో హుజూర్ నగర్ పట్టణంలోని నాలుగో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన దొంతి రెడ్డి పద్మ శుక్రవారం నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో హుజూర్ నగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేసే వారిని కూడా గుర్తించి వారికి తగిన సమయంలో పార్టీలో అవకాశాలు కల్పిస్తామన్నారు ఈ ఎన్నికల్లో టికెట్ వచ్చిన రాకున్నా నిలబడే వ్యక్తులకు అందరూ సంపూర్ణంగా సహకరించి పార్టీ విజయానికి కృషి చేసి అభ్యర్థులను గెలిపించే విధంగా కష్టపడాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మధిర ప్రతాప్ రెడ్డి దాస నాగేశ్వరరావు నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, రాతి కింది రాంబాబు, శ్రీను రామారావు శివ తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా చిన్న మేడారం

### -వనదేవతల దర్శనానికి తరలివచ్చిన భక్తులు

### -తల్లులను దర్శించుకున్న మాజీ మంత్రి మోత్కుపల్లి



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మేడారంలో గద్దలపై కొలువు దీరిన వనదేవతలను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనదేవతలకు (బంగారం) బెల్లం, ఎదురు కోళ్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్న మేడారం పరిసర ప్రాంతాల్లో ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభ కనిపిస్తోంది. చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం వనదేవతలను మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మొదటిసారిగా తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జాతరను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆనాడు ఒక్క ఊరితో పారదమైన జాతర నేడు లక్షలాది మందితో భక్తులు విచ్చేసి వనదేవతలను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్న మేడారంలో శాశ్వత ఏర్పాట్ల కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. గుంటి మధుసూదన్ రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, పాండవుల భాను ప్రకాష్ గౌడ్,గుంటి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్, వీరయ్య, ఎర్ర గోకుల జశ్వంత్, గంధమల సురేష్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



తుర్కపల్లి, మేజర్ న్యూస్: శుక్రవారం రోజున గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీవో వెంకటేశ్వర్లు గారికి సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని అన్నారు మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి కార్మికులకు కర్షకులకు వ్యతిరేకంగా వారి యొక్క చట్టాలను కాల రాస్తున్నారని విమర్శించారు కార్మికులు పోరాడి సాధించుకున్న జీవోలను చట్టాలను మార్చి కార్మికుల పొట్టలు కొడుతున్నారని కార్మికులకు రానున్న కాలంలో ఇప్పుడు పొందుతున్న సౌకర్యాలు కనుమరుగైపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ మండల అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ మండల నాయకులు పోతరాజు సత్యనారాయణ కోట ఆంజనేయులు మహేష్ తోటి మల్లయ్య ధ్యాన బోయిన సురేష్ మధు గడ్డమీది లక్ష్మి ఈదులకంటి పోచమ్మ తలారి మాధవి సుశీల నల్ల సత్తమ్మ పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని కన్నెకల్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి భవన నిర్మాణ పనులను సకాలంలో నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్,ఎఈమధు,గ్రామపంచాయతీ కార్యదర్శి నాగమణి, అంగన్వాడీ టీచర్ సోనీ, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కొండేటి శంకర్ ,మాజీ ఉప సర్పంచ్ గంటెకంప వెంకన్న, సర్నాల రమేష్, కొండేటి వెంకన్న , గంటెకంప మనోజ్, కోడదల సైదులు పాల్గొన్నారు.

# హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పారదర్శకంగా విచారణ జరిపించాలి

**మునగాల,మేజర్ న్యూస్:** కోదాడకు చెందిన దళిత యువకుడు కార్ల రాజేష్ మరణం పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పారదర్శకంగా విచారణ జరిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడకు చెందిన దళిత యువకుడు కాల రాజేష్ మృతి పై మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ బహిరంగ సభలో కార్ల రాజేష్ మూతిపై వాస్తవాలను బయటపెట్టి బహిరంగంగా విసిరిన సవాలుకు, మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉత్తమ్ దంపతులు కార్ల రాజేష్ మృతికి కారణం బొల్లం మల్లయ్య యాదవ్ అని దుష్ప్రచారానికి దిగుతూ రాజకీయ లబ్ధి పొందినందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు, కోదాడ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో లబ్ధి పొందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరో చెప్పాలని సవాలు విసిరారు, టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న ఇప్పుడు కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి రైతుబంధు, ఆర్థిక సహాయం అందించారని, పార్టీలు, జెండాలు చూడలేదని అన్నారు, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ ఉత్తం దంపతులు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి బలహీన వర్గాల నాయకుల్ని కార్యకర్తలను ఉసిగొలిపి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు, స్థానిక ఎమ్మెల్యే



ఆదేశాలతోనే చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరి కొంతమంది పోలీసులు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని చిత్రహింసలు పెట్టి రాజేష్ మరణానికి కారకులు అయ్యారని మీడియా సాక్షిగా బహిరంగ సభలో మందకృష్ణ మాదిగ విమర్శించారని ఆయన చేసిన విమర్శలను సమాధానం చెప్పలేక ఉత్తమ్ దంపతులు కొంతమంది కారే కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశాలు పెట్టి దుష్ప్రచారానికి తెర లేపారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు తొగరు రమేష్, గోపిరెడ్డి నాగిరెడ్డి, కోలా ఉపేందర్, ఉడుం కృష్ణ, ఎల్ నాగబాబు, గడ్డం లింగయ్య, కాపర్తి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరేయాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొంది మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య,బిజెపి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ సమత అన్నారు. శుక్రవారం బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డుల అభ్యర్థులతో పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి నామినేషన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అన్ని వార్డులలో అధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, కూరాకుల వెంకన్న, పోటీ చేస్తున్న అభ్యర్థులు పోచంసోమయ్య, పత్తి శివఉమాపార్వతి, గుమ్మడవెల్లిపరశురాములు, మోత్కూర్ బ్రహ్మచారి , ఎడ్ల రమాదేవి రాము, మరాటి విజయలక్ష్మి,బెల్లంకొండ ఆంజనేయులు, దొంతర బోయిన ధనలక్ష్మి సత్యనారాయణ,మధు సోమేశ్వరి, ఏశబోయిన రమణ, అన్నెపు సత్యనారాయణ , బీసు మధు, గొడుగు చంద్రమౌళి, బద్దం మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఆరె శ్రీను, జినుకల దశరథ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపాల్టీ లో బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాల్టీ లో బిఆర్ఎస్, సిపిఎం కూటమిని గెలిపించి మున్సిపాల్టీ అభివృద్ధికి బాటలు వేయాలని మోత్కూర్ మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి కోరారు. శుక్రవారం తమ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మోత్కూర్ మున్సిపాల్టీ లో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్ప ఈ రెండు సంవత్సరాల కాలంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. మోత్కూర్ మున్సిపాల్టీ లో 11 వార్డులలో బరిలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థుల తోపాటు, 8 వ వార్డులో సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములును గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర నాథ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాది రెడ్డి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మర్రి అనిల్, కూరపాటి రాములు, గుండు లక్మి, కందుకూరి నర్సింహా, జెల్ది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర త్రిశక్తి ఆలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ, మేజర్ న్యూస్ః**మండల కేంద్రంలోని శ్రీ హరిహర త్రిశక్తి ఆలయంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కుంభాభిషేక మహోత్సవం 8వ రోజు త్రిశక్తి అమ్మవార్లకు 1008 మంది మహిళలతో సహస్ర (1008) కలశాలతో వలిగొండ రామాలయం నుంచి త్రిశక్తి దేవాలయం వరకు దేదిప్యమానంగ శోభాయాతగా వచ్చి వారు తెచ్చిన కలశాలతోని అమ్మవార్లకు అంగరంగ వైభవంగా అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకల్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ఎస్ ఐ యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం తో పాటు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆర్యవైశ్యులు అయ్యప్ప భక్తులు శోభాయాత్రను ఎటువంటి సంఘటనలు జరగకుండా విజయవంతం చేశారు నాగారంలోని సాయికృష్ణ ఎల్డర్ కేర్ హోమ్ చైర్మెన్ సాయికృష్ణ వారి సిబ్బందితో సహా భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్ బోళ్ల శ్రీనివాస్ తుమ్మల శ్రీనివాస్ వార్డు మెంబర్ బత్తిని నాగేష్ గౌడ్ కసిర బోయిన లింగయ్య యాదవ్ ఆలయ నిర్వాహకులు అర్చకులు నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డు అభ్యర్థిగా కోక రేణుక బిక్షం నామినేషన్ దాఖలు



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిగా కోక రేణుక బిక్షం శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రేణుక బిక్షం మాట్లాడుతూ తన భర్త ఆర్ఎంపి డాక్టర్ గా గత 6 సంవత్సరాలుగా మోత్కూరు మున్సిపల్ పరిధిలో సేవలు అందించడమే కాకుండా, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడనున్నట్లు, తమను ఆదరించి గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోక బి.ఆర్. ఫౌండేషన్ ఛైర్మెన్ కోక బిక్షం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లు కొణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, స్థానికులు సామ పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పగిడిమర్రి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కనగల్, మేజర్ న్యూస్ :** కనగల్ మండలం పగిడిమర్రి గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమైనవి. ఉదయం అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.కాగా శనివారం ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరగనుందని గ్రామ సర్పంచి నాగబెల్లి నాగమ్మ సైదులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కళ్యాణం అనంతరం అమ్మవారికి గ్రామస్తులు బోనాలను సమర్పిస్తారని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# 12 వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సువర్ణ నర్సింహ



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపల్ 12 వ వార్డు స్థానానికి స్వతంత్ర అభ్యర్థి కూరెళ్ళ సువర్ణ నర్సింహ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ సమస్యల పట్ల అవగాహన ఉందని, ఒక్కసారి ఆదరించి ఓటు వేసి గెలిపించాలని, తమను గెలిపించినట్లయితే కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# కౌన్సిలర్ అభ్యర్థిగా వంగాల దానయ్య నామినేషన్

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 5వ వార్డ్ నెంబర్గా వంగాల దానయ్య శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. 5వ వార్డు సభ్యులు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.నన్ను గెలి పిస్తే 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.



## కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలిః . వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ




**కనగల్, మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కనగల్ వైద్యాధికారి రామకృష్ణ కోరారు. శుక్రవారం స్పర్ష్ అవగాహనలో భాగంగా వైద్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో లేదా పొరుగువారిలో లేదా సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాగినప్పుడు లేదా దాని మీద నొప్పి కలిగించినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్లు సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స చేసుకోవాలని సలహాలను సూచనలను అందివ్వాలి అన్నారు. కుష్టి వ్యాధిగ్రస్తులు,కుష్టి వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహించి వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స తీసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. కుష్టి వ్యాధిగ్రస్తులను సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఎటువంటి వివక్షత చూపకుండా ప్రేమతో వారి ఆత్మగౌరవాన్ని పరిరక్షించేలా పాటు పడాలన్నారు. కుషి వ్యాధి ఒక బ్యాక్టీరియా ద్వారా వచ్చి వ్యాధి అని, ఏం డి టి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధి పూర్తిగా నయమవుతుందని సత్కర్ చికిత్స ద్వారా కుష్టి వ్యాధి మూలంగా వచ్చే అంగవైకల్యం రాకుండా నివారించుకోవచ్చు అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టి వ్యాధి రైతు భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధిగ్రస్తులని గౌరవించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ సాయి శిల్ప, ఆప్తమాలజిస్ట్ ప్రకాష్, హెచ్ ఓ లు వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న న్యాయవాదులు



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బార్ కౌన్సిల్ ఎన్నికలు న్యాయవర్గంలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపాయి. ఎన్నికల రోజున ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద న్యాయ వాదులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్రమశిక్షణతో వరుసల్లో నిల్చుని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నారు. న్యాయ వృత్తి భవిష్యత్తును నిర్ధారించే కీలక ఎన్నికలుగా బార్ కౌన్సిల్ ఎన్నికలను న్యాయవాదులు భావిస్తున్నారు. అందుకే సీనియర్ న్యాయవాదుల నుంచి జూనియర్ న్యాయవాదుల వరకు అందరూ సమాన ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారు. కొన్ని కేంద్రాల్లో ఉదయం నుంచే పొడవైన క్యూలు దర్శనమిచ్చాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. భద్రతా సిబ్బంది నియోగంతో పాటు, క్రమబద్ధమైన ఓటింగ్ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. న్యాయవాదుల సహకారంతో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.

## కాంగ్రెస్ పార్టీటికెట్ ఇవ్వలేదని కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం



**చండూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలో భూతరాజు వేణుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన చండూరు మున్సిపాలిటీలో చోటుచేసు కుంది. మునుగోడు నియోజకవర్గం లోని ఒక్కసారిగాఅధికార పార్టీలోని వర్గవిభేదాలు రచ్చకెక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్( బీ -ఫామ్ ) దక్కలే దన్న మనస్థాపంతో ఓ కార్యకర్త ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం స్థానికంగా కలంకలం రేపింది. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూప్ తగాదాలు లేవని కార్యకర్తలంతా ఏకతాటిపై ఉన్నారని గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియా ముందు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఆ ప్రకటన వెలువడిన మరునాడే చండూరు మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపు వ్యవహారంలో పార్టీలోని అసమ్మతిని బట్ట బయలు చేసింది. చండూరు మున్సిపాలిటీలో 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సంసిద్ధం కాగా బీఫామ్ దక్కకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయనను చికిత్స నిమిత్తం చండూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీలో తనకు టికెట్ దక్కుతుందని ఎంతో ఆశగా ఎదురుచూసిన వేణుకు దక్కకపోవడంతో ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తుంది.

## గాంధీజీ ఆశయ సాధనకు పాటుపడాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** అహింస మార్గాన్ని ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట లోని మహాత్మ గాంధీ విగ్రహానికో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాటడారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని శాంతియుతంగా స్వాతంత్రాన్ని సంపాదించిన ఘనత మహాత్మా గాంధీ కే దక్కుతుందన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ఆశయాలను సాధించడంలో నేటి యువత ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్, కుంచపర్తి రాజశేఖర్, సహాయ కార్యదర్శులు తప్సీ అనిల్ కుమార్ , బచ్చు శ్రీనివాస్ సభ్యులు శ్రీరంగం రాము, వందనపు వెంకటేశ్వర్లు, దేవర శెట్టి సోమయ్య,మంచాల శ్రీనివాసు,తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, వెంపటి శబరినాథ్,మిట్టపల్లి రమేష్ , నూనే యుగంధర్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి మౌలిక వసతులు ఎంతో కీలకం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధికి మౌలిక వసతులు ఎంతో కీలకమని దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి దేవలమ్మ నాగారం గ్రామంలో విద్యుత్ శాఖ పల్లెబాట కార్యక్రమం ఏఈ సతీష్ చేపట్టారు. ఈ సందర్భంగా 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ను ఏఈ సతీష్ తో కలిసి సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. రోడ్డు మధ్యలో ఉన్న ఇనుప స్తంభాల స్థలంలో, సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనుప్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి, పన్నాల రాజిరెడ్డి, బొమ్మ మైసయ్య,లైన్మెన్ సూర్యనారాయణ, కిషోర్ కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** డైరెక్టర్, సెక్రటరీ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు శ్రీ కృష్ణ ఆదిత్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి,ప్రిన్సిపాల్స్ తో జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయములో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 02 నుండి జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మరియు ఫిబ్రవరి 25 నుండి జరుగే వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఎటువంటి అవకతవలు జరగకుండా నిర్వ హించాలన్నారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటూ పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలను పెంచాలని అధికారులను, జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించడం జరిగినది.ఈ సమావేశములో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి రమణి, ప్రిన్సిపాల్స్ పాల్గొనడం జరిగింది.

## పంట పొలాలు ధ్వంసం చేయకండి.. రైతులు ఆవేదన




**పాలకీడు, మేజర్ న్యూస్:** రైతుల పంట పొలాలను పైపులేం పేరుతో ధ్వంసం చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు ఈరోజు పాలకీడు మండలం కోమటికుంట గ్రామంలోని రైతుల పొలాలలో ధ్వంసం చేస్తూ గుండెబోయిన గూడెం లిఫ్ట్ పనులలో పైపులైన్లు వేయడం కోసం రైతులు రెండు నెలల క్రితం వేసిన నాట్లను జెసిపి తోటి ధ్వంసం చేస్తూ పంట పొలాల్లో విద్వాంసాన్ని సృష్టించడం సరికాదని మండిపడ్డారు చెరువు తండా కొత్త తండా కోమటికుంట గ్రామ రైతులు ఈ పైపులైన్ పేరుతోటి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఒక్క నెల రోజులు అయితే ఆ పంట పొలాలను కోతలు కోసుకుంటారు దాని తర్వాత ఈ పైప్ లైన్ పనులను ప్రారంభిస్తే ఎవరికి ఎటువంటి నష్టం ఉండదని అన్నారు హుజూర్నగర్ నియోజకవర్గ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు కూడా దయచేసి ఆ కాంట్రాక్టర్లతో మాట్లాడి ఈ ఒక్క నెల రోజులు ఆ పైపులైన్ పనులను ఆపాలని రైతుల తరపున విజ్ఞప్తి చేశారు పైప్లైన్ పనులను ఆపకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పంట పొలాలలోనే ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో రైతులు హనుమనయక్, శ్రీకాంత్. వీరయ్య .అంజి. ముక్త. గంగమ్మ. బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శివ భక్తులకు అన్నప్రసాద వితరణ

**ఆత్మకూరు( ఎం), మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని శివ స్వాములకు దేవస్థాన కమిటీ చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ్ మణెమ్మ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శివ స్వాములకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడిని ఆశీస్సులు ప్రసాదించాలని శివ స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కిరణ్ ,కీర్తి, గురు శివ స్వామి అయోధ్య శివ స్వాములు నరసింహ నర్సిరెడ్డి శ్రీశైలం భాగ్యలక్ష్మి శ్యాము విజయ్ ఉపేందర్ వెంకటేష్ యాదగిరి నర్సయ్య ప్రసాద్ సంతోష్ సందీప్ పురుషోత్తం దామోదర్ సాయి రాజు మల్లేష్ రవి సురేష్ తదితరులు స్వాములు పాల్గొన్నారు.

# ముగిసిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు

**కోదాడ, మేజర్ న్యూస్:** తెలంగాణ బార్ కౌన్సిల్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కోదాడ కోర్ట్ ఆవరణలో జరిగిన పోలింగ్ కేంద్రం నెం.69 లో ముమ్మరంగా పోలింగ్ కొనసాగింది.పోలింగ్ కేంద్రం నెం.69 కు ఎన్నికల ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,సహాయ పోలింగ్ అధికారులు గా రామిశెట్టి రామకృష్ణ, సాధు శరత్ బాబు,యడ్లపల్లి వెంకటేశ్వం రావులను తెలంగాణ బార్ కౌన్సిల్ నియమించారు. ఈ ఎన్నికల కు ఎన్నికల పరిశీలకులు గా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉమర్,సహాయకులు గా షేక్ మోసిన్ అలీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధాన పోలింగ్ అధికారి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు 115మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 23స్థానాల కోసం 203 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా కోదాడ కోర్టులో ఉన్న 117 మంది ఓటర్ల లో 115 మంది తమ ప్రాధాన్యత లు ఇస్తూ ఓటు వేశారన్నారు.పోలింగ్ కేంద్రం, ఇతర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు.బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరుపున న్యాయవాదులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, బార్ కౌన్సిల్ అభ్యర్థి సాముల రాంరెడ్డి తన ఓటింగ్ సరళిని తెలుసు



కునేందునకు వచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,కోడూరు వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి,రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి,ఎజం శాస్త్రి,రంజాన్ పాషా,సిలివేరు వెంకటేశ్వర్లు,సంపేట సుధాకర్,వాసు,కె.ఎల్.ఎన్. ప్రసాద్,షేక్ హుస్సేన్,సామా నవీన్,ంజ చలం,కె మురళి,షేక్ నయిమ్,ధనలక్ష్మి, రమేష్ బాబు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామస్థులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పుట్ల శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి తో కలిసి సందర్శించారు.
ఈ సందర్భంగా ఉప ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు గ్రామస్థులకు పూర్తిస్థాయిలో అందేలా పనిచేయాలనీ ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలను నిరంతరం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిణి డాక్టర్ మాధురి, ఉప ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు రామలింగ స్వామిని దర్శించుకున్న మల్లికార్జున్ రెడ్డి



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కెట్ పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ,దర్శించుకున్నారు.అనంతరం మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చెరువుగట్టు దేవస్థానం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌడంపల్లి సర్పంచ్ గంట వెంకట్ రెడ్డి , రేగట్టే మహేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, బెండల్పాడు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఎనుగుల దోరి మాజీ సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ చిన్న నారాయణపురం ఊదర్ లింగ స్వామి, బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు నడింపల్లి శ్రీనివాస్, చెరువు గట్టు వార్డు సభ్యులు చీర రమేష్,కడగంచిమంజుల-శంకర్,దాసోజు బిందు -కోఠి,చీర యాదయ్య, దయ్యాలా మల్లయ్య,దెండే లింగయ్య, చీర వెంకన్న,మోటే లక్ష్మణ్, మేడి శంకర్, కొమ్ము అశోక్ కొమ్ము శంకర్ గాదె లింగయ్య, వల్లూరి నర్సింహా,గండ్రమల్ల ఎల్లయ్య మల్గా శివ,చీర శంక ర్ కప్పల లింగస్వామి దయ్యాల స్వామి, వల్లూరి చందు,మిర్యాల రమేష్ గబ్బర్ ఎల్ఐసి శంకర్, బండమీది లింగస్వామ, దొడ్డి శ్రీను, మర్రి శివ,దొడ్డి రాములు, గండ్రమళ్ళ శ్రవణ్,మందుల ఈశ్వర్ బి ఆర్ ఎస్ బొబ్బల వెంకట్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నడిపిస్తున్న ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి పి వెంకటరమణరెడ్డి అడ్డగూడూర్ మండలం కంచనపల్లి గ్రామంలో గల కిసాన్ అగ్రిమాల్, ను అడ్డగూడూర్ లోని ధనలక్ష్మి ఇంటర్ ప్రైసెస్, ఆర్ సి ఎస్ ఫార్మ్ హబ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం మరియు చౌలరామారం లోని అగ్రి రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాప్స్ లను సందర్శించి తనిఖీ చేసారు. ఇందులో భాగంగా యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు లో ప్రదర్శించాలని అలాగే ఎరువులు అమ్మగానే ఆన్లైన్ లో బిల్లింగ్ చేసి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలనీ డీలర్స్ కి సూచించారు. అలాగే యూరియా కొరత లేదు అని తెలియజేశారు రైతులు కూడా ఒకేసారి మొత్తం లో ఎరువులు కొనుగోలు చేయొద్దు అని ఏ దఫాకి కావలసిన ఎరువులను అప్పుడే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో పాండురంగ చారి తదితరులు ఉన్నారు.

## అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును ఎత్తి వేయాలి: తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి నోటీస్ ఇవ్వడాన్ని నిరసిస్తూ తుంగతుర్తి మండల కేంద్రం లో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లో వచ్చిన రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో హరీష్ రావు,కేటీఆర్, సంతోష్ లతో పాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ని వేధించదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అధికారం రావడానికి ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం. మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్ ,సర్పంచ్ లు. అన్నారం కుంచాల శ్రీనివాస్ రెడ్డి. మనోజ్. రమేష్. కర్ణాకర్ మండల నాయకులు. మల్యాల రాములు. గుడిపాటి వీరయ్య. కడారి దాసు.గోపగాని రమేష్ మట్టిపెల్లి వెంకట్. సోమేశ్. యాకూబ్.. గునిగంటి యాదగిరి.. తునికి లక్ష్మి. గోపగాని శ్రీనివాస్. తడకమళ్ల రవి.. మల్లేష్..బొజ్జ సాయికిరణ్. వెంకటేష్ భాస్కర్. మహేందర్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగిస్తాం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో రోడ్డు పక్కన పేరుకుపోయిన మట్టి, రాళ్లను తొలగించే పనులను గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య చేపట్టారు. గ్రామంలో ప్రధాన రహదారి వెంట మట్టి, రాళ్లు పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వాటిని గమనించిన సర్పంచ్ తక్షణమే స్పందించి శుభ్రత పనులు చేపట్టినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత, రహదారి భద్రతకు గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల సమయంలో పేరుకుపోయిన మట్టిని తొలగించడం వల్ల రవాణా సౌకర్యం గా మారుతుందని అన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇలాంటి పనులు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోశుక్రవారం జెడ్ పి హెచ్ ఎస్ అడ్డగూడూర్ హైస్కూల్లో సీఎం కప్ రెండవ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలు ను ఎంపీడీవో శంకరయ్య ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, ఎంపివో ప్రేమలత, పర్యవేక్షకులు దేవేందర్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎపివో రవీందర్, పిడిలు నరేష్, అశ్విని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులను ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు. ఎంపీడీవో శంకరయ్య సన్మానం చేశారు.

## వివక్షతను అంతం చేయడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**



గరిడేపల్లి లో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడడం అనే నినాదంతో స్పర్శ కుష్ఠ వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ఉంటుందని డాక్టర్ వి నరేష్ తెలిపారు వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని శరీరం స్పర్శ లేని రాగి రంగు మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం చెవుల పైన బుడపలు స్పర్శ కోల్పోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం లాంటిది ఉంటే వెంటనే తెలపాలని ఆశా కార్యకర్తలకు హారిక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారు కోరారు విధానం ద్వారా వ్యాధిని పూరిగా నయం చేయవచ్చు అని వారు తెలిపారు ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి గడ్డపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ఉపసర్పంచ్ సంజీవ సిహెచ్ఓటి నరసింహ సూపర్వైజర్ ఇన్ అంజయ్య వెంకటరమణ సెక్రటరీ నాగేశ్వరరావు ఆరోగ్య సిబ్బంది కవిత అంజలి ఆశా కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మహిళా సంఘాలది కీలక పాత్ర



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని తహసీల్దార్ నెలపట్ల నరేష్,మండల అభి వృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన సంఘుబంధం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాల బలోపేతం, సమావేశాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా భవనాలను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమన్నారుకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ, ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,ఎంపీఓ విజయ భాస్కర్, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సీసీ మల్లీశ్వరి, పంచాయతీ కార్య దర్శి స్వామి, వార్డు సభ్యులు జీడిమడ్ల నరేష్, జాల నర్సింహ, దాము కేతమ్మ, బోయపర్తి ప్రసాద్, సూర సురేష్, గోలి పార్వతి, సంఘభంధం అధ్యక్షురాలు చేపూరి చంద్రకళ, సభ్యులు బోయపర్తి యాదమ్మ, జీడిమడ్ల యాదమ్మ, విఒఏలు పద్మ, లావణ్య, ఇందిరమ్మ, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప గ్రామస్తులు భీముడు మల్లేష్, దాము నర్సింహ, జీడిమడ్ల వెంకయ్య, బోయపర్తి లింగయ్య, సంకు శంకర్, వక్కంటి శ్రీనివాస్ రావు, వక్కంటి సుమన్, యాదగిరి రెడ్డి, జీడిమడ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ్ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అన్నారం, తుంగతుర్తి గ్రామాల్లో వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలు కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం డి టీ చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్, అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,డాక్టర్లు విజయ్ కుమార్,మౌనిక, భూమిక, సరిత, బైన రమ్య , ఏ ఎన్ ఎం లు భారతి, స్వప్న, రజిత,కమల, స్వాతి, రూప, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న,నరసింహా చారి, యాదగిరి ఆరోగ్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధికారిని సన్మానించిన అర్వపల్లి శంకర్



**మునగాల, మేజర్ న్యూస్ :**మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయాలలో మండల విద్యాధికారి పి వెంకటేశ్వర్లు రాష్ట్రస్థాయిలో ఫండమెంటల్ లెర్నింగ్ స్టడీస్ ప్రోగ్రాంలోఉత్తమ విద్యాధికారిగా రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన సందర్భం గా పాఠశాల ప్రిన్సిపల్ అరవపల్లి శంకర్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పిడతల వెంకటేశ్వర్లు మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకొని జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటారని తెలియజేశారు, ఎంఈఓ మాట్లాడుతూ తన చేసిన కృషికి ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందని దీనిని బాధ్యతగా భావించి మరింత కృషిచేసి మండలంలో విద్యాభివృద్ధికి పాటుపడతానని తెలియజేస్తూ తనను ఆహ్వానించి సత్కరించిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అదేవిధంగా తన డ్యూటీ తాను చేసుకుంటూ పోతున్నట్లుగా భవిష్యత్తులో కూడా అదే విధంగా విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వకుండా పని చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆజం బాబా , ఎర్ర అంజన్ రెడ్డి పాఠశాల , చైర్ పర్సన్ ఉషారాణి ఏవో ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఎన్. గోపాల్ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రామాలయంలో మూడో రోజు వైభవంగా అధ్యయనోత్సవాలు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానములో అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం మూడవ రోజు ఉదయము పల్లకి సేవ,ఆయుర ప్రబంధ సేవ, చతుర్వేద, గీతా రామాయణ, భాగవత, ద్రావిడ వేదపారాయణము మరియు సాయంత్రము పరమ పదోత్సవము అనంతరము నివేదన నీరాజనమంత్ర పుష్పములు,తీర్థ ప్రసాద వినియోగము జరిగినది. శనివారం మధ్యాహ్నము శ్రీ స్వామి అమ్మవారలను పెండ్లి కుమారుని ,పెండ్లి కుమార్తెను చేసి సాయంత్రము శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము నుండి ఊరేగింపుగా బయలుదేరి ఫణిగిరి శ్రీసీతారామచంద్ర స్వామి కొండపైకి చేరుకో నున్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమములో, స్థానాచార్యులుముడుంబ శ్రీనివాసా చారులు, ప్రధాన అధ్యాపకులు నల్లాన్ చక్రవర్తుల బదరీ నారాయణా చార్యులు, ముడుంబ జగన్నాథ చార్యులు, ఆలయఅర్చకులు నరగిరినాథుని నర్సింహాచార్యులు,రంగ భట్టా చార్యులు,భాస్కరాచార్యులు, మురళి కృష్ణమాచార్యులు భక్తులు కోటా సూర్యప్రకాశ్రావు,గుండా రమేశ్, పొనుగుపాటి అశోక్, వెంకటేశ్వర రావు,కాంతయ్య, పశ్య పిచ్చమ్మ, వెన్న పద్మ, భారతమ్మ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వాసవి క్లబ్, గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్యమండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ,మండల గౌరవ అధ్యక్షుడు ఇడుకుల్ల బిక్షమయ్య,పట్టణ కోశాధికారి బండారు శ్రీనివాస్, వేణు గోపాల స్వామి దేవస్థానం చైర్మెన్ దోసపాటి ప్రసాద్,పట్టణ గౌరవ సలహాదారు బూరుగు జనార్దన్,దోసపాటి కొటేశ్వర్,యూత్ అధ్యక్షుడు పసునూరి సంపత్,వాసవి క్లబ్ చైర్మన్ మంచికంటి సంతోష్, పసునూరి చంద్రశేఖర్,పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దోసపాటి విష్ణు మూర్తి, బండారు రమేష్,వాసవి క్లబ్ కోశాధికారి గర్రె వెంకన్న,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట



**చింతపల్లి, మేజర్ న్యూస్:**తెలంగాణ ప్రజా ప్రభుత్వము గ్రామాలలోని క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందని చింతపల్లి సర్పంచ్ కాసారపు. శ్వేతా శ్రీనివాస్ అన్నారు.. చింతపల్లి మండలంలోని చింతపల్లి మండల కేంద్రంలో రెండవ ఎడిషన్ మండల్ లెవెల్ సీఎం కప్ క్రీడా పోటీలు ఈరోజు చింతపల్లి ఎంపీడీవో. సుజాత తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. చింతపల్లి మండలంలోని క్రీడాకారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఇందూజ, విద్యాధికారి నిరుడు .అంజయ్య, ఎస్సై ముత్యాల. రామ్మూర్తి, జడ్పీహెచ్ఎస్ పీఈటీలు, స్కూల్ సిబ్బంది , వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బలపరుస్తున్న అభ్యర్థులు నేరేడుచర్ల మున్సిపాలిటీలో పోటీలో నిలుస్తున్నారు ప్రజలు మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించాలని ఆపార్టీ జిల్లా నాయకురాలు కొత్తపల్లి రేణుక కోరారు వీరంతా గత ఆరు సంవత్సరాల నుంచి పేదల గుడిసెల కోసం మరియు ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తూ ప్రజా పోరాటాలే శ్వాసగా జీవిస్తున్నారని వీరు గెలుపు ప్రజా గెలుపని వీరు గెలిస్తే ఆ వార్డులలో ప్రజల అవసరాలతో పాటు వార్డు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు కావున ప్రజలు ఎలాంటి తాయలాలకు ఆశపడకుండా విప్లవ పార్టీ అభ్యర్థులైన మాసులైన బలపరుస్తున్న మా కామ్రేలను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. రెండో వార్డ్ అభ్యర్థిగా దేవుళ్ళ సుమలత మూడో వార్డ్ అభ్యర్థిగా సయ్యద్ హుస్సేన్ ఐదవ వార్డ్అభ్యర్థిగా ఉబ్బపల్లి సైదులు, ఆరోవ వార్డ్ అభ్యర్థిగా వాస కరుణాకర్, 8వ వార్డు అభ్యర్థి వాసశైలజ. 11వ వార్డు అభ్యర్థిగా వేమునూరు పావని, 13వ వార్డు అభ్యర్థిగా సిరికొండ శ్యామల,14వ వార్డు అభ్యర్థిగా చందన బోయిన లక్ష్మి, 15 వ వార్డు అభ్యర్థి గా వాస పల్లయ్య నామినేషన్ వేయడం జరిగింది.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆరోగ్య మిత్రలు



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఆరోగ్య మిత్రాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన ఆ శాఖ మంత్రి దామోదర రాజా నరసింహను ఆరోగ్య మిత్రాలు ఘనంగా సన్మానించారు. ఆరోగ్య మిత్రులకు డీఈవో డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ స్ట్రైంత్ , ఎనిమిది గంటల పని విధానం ,ఆరోగ్య మిత్రలకు సాధారణ సెలవులు మంజూరు కానున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## నరసింహ మృతదేహానికి నివాళులు

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కెట్ పల్లి మండలం కొండపాక గూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన నర్సింహా అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఈ కార్యక్రమం లో పాల్గొన్న నార్కెట్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, గడుసు శశిధర్ రెడ్డి, తిరుగుడు నగేష్, జీడిమెట్ల చలపతి రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి సామ అంజిరెడ్డి మాద్దుల యాదగిరి రావు మారం కొండల్ రెడ్డి, దాసరి శివరాజు, మేక రమేష్ రెడ్డి, మేక రవి, తిరుగుడు రవి, తిరుగుడు శివరాజు పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ క్రీడా పోటీలు

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ?నివారం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం అవుతున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మునయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు కోకో, కబడ్డీ ,వాలీబాల్, అథ్లెట్ గేమ్స్ కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయిలో ఆడిపించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. వివరాలకు పీడీ కరుణాకర్ రెడ్డిని కలవాలని ఆయన సూచించారు.

